క్లుప్తంగా

విద్యుత్ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళి

బోధన్/ ఆర్మూర్‌టౌన్: ఉమ్మడి రాష్ట్రంలో నాటి సీఎం చంద్రబాబు ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పోలీసుల కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు సీపీఎం నాయకులు పట్టణ కేంద్రంలోని రాకాసీపేటలో గురువారం ఘన నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు, చార్జీల పెంపుదలకు వ్యతిరేక ఉద్యమంలో భాగంగా 2000 ఆగస్టు28న హైదరాబాద్‌లో ప్రదర్శన పై పోలీసులు కాల్పులు జరిపారని నాయకులు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకుడు గంగాధర్ అప్ప, సభ్యులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో విద్యుత్ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, కుల్దీప్ శర్మ, భూమేశ్, రాజు, నవీద్, శ్రావణ్‌కుమార్, అమిర్ధన్ పాల్గొన్నారు.

పశువులను మేతకు పంపొద్దు

కమ్మర్‌పల్లి: భారీ వర్షాల నేపథ్యంలో రైతులు పశువులను మేతకు పంపొద్దని మండల పశు వైద్యాధికారి రాజశేఖర్‌రావు సూచించారు. ఇంటి వద్ద, పశువుల పాకలో పశువులను ఉంచాలన్నారు. విద్యుత్ తీగలు, స్తంభాలకు దూరంగా ఉంచాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కమ్మర్‌పల్లి: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రైవేట్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, బురక గంగాధర్ గురువారం తెలిపారు. మరిన్ని వివరాలకు 94909 02994, 96408 12135, 81850 46621 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

వర్షంలోనే కరెంట్ స్తంభాలు ఎక్కి..

డొంకేశ్వర్: మండల కేంద్రంలో విద్యుత్ సమస్య ఏర్పడింది. వెంటనే స్పందించిన లైన్‌మన్, అసిస్టెంట్ లైన్‌మన్ రవీందర్, దేవిదాస్ భారీ వర్షంలో కూడా కరెంట్ స్తంభాలను ఎక్కుతూ సమస్య ఎక్కడ వచ్చిందో పరిశీలించారు. వర్షంలో సైతం విధులను నిర్వర్తించి విద్యుత్ సమస్యను పరిష్కరించి గ్రామానికి కరెంట్‌ను అందించినందుకు గ్రామస్తులు వారిని అభినందించారు.

బాధితులకు పట్టాల పంపిణీ

బోధన్‌టౌన్: కురుస్తున్న వర్షాలతో ఇళ్లలో వర్షపు నీరు చేరి ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఇళ్లపై కప్పే పట్టాలను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ జాదవ్ కృష్ణ, రెడ్ క్రాస్ సొసైటీ బోధన్ డివిజన్ అధ్యక్షుడు బసవేశ్వర్‌రావు, బోధన్ మండల అధ్యక్షుడు కొడాలి కిశోర్‌కుమార్, జిల్లా ప్రతినిధులు శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, స్థానికుడు సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

వేముల సురేందర్‌రెడ్డికి ఘన నివాళులు

వేల్పూర్: మండల కేంద్రంలో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి తండ్రి దివంగత సురేందర్‌రెడ్డి వర్ధంతిని బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేల్పూర్ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా రైతులకు సురేందర్‌రెడ్డి అందించిన సేవలను కొనియాడారు. నాయకులు మిట్టపల్లి గంగారెడ్డి, మిట్టపల్లి మహిపాల్, రేగుల్లరాములు, జైడి నాగధర్‌రెడ్డి, మీసాల శ్యాంరావు, గంగాధర్‌గౌడ్, దొల్ల రాజేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ద్యావతి రాజ్‌కుమార్, నితీశ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షంలో పంచాయతీ కార్యదర్శుల పరుగులు

- జీపీల్లో ఓటర్ల జాబితా ప్రదర్శన

డొంకేశ్వర్: భారీ వర్షాన్ని లెక్క చేయకుండా డొంకేశ్వర్ మండలంలోని జీపీ కార్యదర్శులు వారి కార్యాలయాలకు పరుగులు పెట్టారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం జీపీ కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై వార్డుల వారీగా ఓటర్ల ఫొటో ముసాయిదా(డ్రాఫ్ట్) జాబితాను ప్రదర్శించాలి. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నా మహిళా పంచాయతీ కార్యదర్శులు సైతం రెయిన్ కోట్‌లు వేసుకుని జీపీలకు చేరుకున్నారు. ఓటరు లిస్టును అతికించి అధికారులకు ఫొటోలు పంపారు. ఈ నెల 30వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరించి సెప్టెంబర్ 2న తుది జాబితాను మళ్లీ ప్రచురించనున్నట్లు వారు తెలిపారు.



డొంకేశ్వర్‌లో కురుస్తున్న వర్షం



కోమట్‌పల్లిలో ఉధృతంగా ప్రవహిస్తున్న అలుగు



ఆలూర్ నుంచి గుత్ప వెళ్లే మార్గంలో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఎంపీడీవో



మామిడిపల్లిలో మురికికాలువలను పరిశీలిస్తున్న అధికారులు

ఎడతెరిపి లేని వర్షం



ఆర్మూర్ రాజారాంనగర్ కాలనీ శివారులో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

- గ్రామాల్లో ఉప్పొంగుతున్న వాగులు
- నీట మునిగిన పంట పొలాలు
- పలు ప్రాంతాల్లో నిలిచిపోయిన రాకపోకలు



వేల్పూర్: పచ్చలనడ్కుడ చెక్‌డ్యాం వద్ద ప్రవహిస్తున్న వరద

డొంకేశ్వర్/ఆర్మూర్‌టౌన్/మాక్లూర్/ బాల్కొండ/ కమ్మర్‌పల్లి/ వర్ని/ వేల్పూర్/ రుద్రూర్/ నందిపేట్/ రెంజల్/ నవీపేట్/ పెర్కిట్/ బోధన్/ బోధన్‌టౌన్/ బోధన్‌రూరల్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బుధవారం సాయంత్రం నుంచి గురువారం రాత్రి వరకు వర్షం దంచికొట్టింది. దీంతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్డు మీదుగా వరద పారుతుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. డొంకేశ్వర్ మండలంలో పదిన్నర సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కోమట్‌పల్లి శివారులోని చెరువు అలుగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌కు ఆనుకుని వేసిన పంట పొలాలు కొన్ని నీట మునిగాయి. ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డులో కాలనీలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. మున్సిపల్‌కమిషనర్ రాజు, ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ పలు ప్రాంతాల్లో నిలిచిపోయిన నీటిని తొలగింపు చర్యలు చేపట్టారు. కమలా నెహ్రూ కాలనీలో గుట్టపై బండరాయి జారిపడి ఓ ఇంటిపై పడి కొంతమేర ధ్వంసమైంది. ఇంట్లో ఇద్దరు కుటుంబీకులు ఉన్నా వారికి గాయాలు కాలేదు. పట్టణంలోని 1300ల ప్లాట్లు గల కాలనీ జలమయమైంది. దీంతో కొందరు కాలనీ వాసులు సమీపంలో ఉన్న డబుల్‌బెడ్ రూం ఇళ్లలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న మున్సిపల్‌శాఖ అధికారులు, పోలీసులు ప్రభుత్వం అర్హుల జాబితా ప్రకటించే వరకు అక్కడికి వెళ్లకూడదని సూచించారు. మాక్లూర్ మండలంలోని మాదాపూర్, బొంకన్‌పల్లి, చిక్లి, మాక్లూర్(చింతల్ చెరువు), గొట్టిముక్కల, మాణిక్‌భండార్ చెరువులు నిండాయి. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కమ్మర్‌పల్లి మండలంలో భారీ వర్షానికి కమ్మర్‌పల్లి నుంచి ఉప్లూర్ వెళ్లే రహదారి కోతకు గురైంది. వరద ఉధృతికి వర్ని మండలం నుంచి బడాపహాడ్, మొండి సడక్ నుంచి బడాపహాడ్, వర్ని నుంచి నిజామాబాద్, చందూర్ నుంచి నిజామాబాద్, మోస్రా నుంచి ఎడపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల్పూర్ మండలంలో పెద్దవాగు, కప్పలవాగు వరద ఉధృతితో పొంగి ప్రవహించాయి. వేల్పూర్, రామన్నపేట్ గ్రామాల మధ్య రోడ్డు కోతకు గురైంది. నిజాంసాగర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి వేయడంతో పొతంగల్ మండలంలో మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నందిపేట మండలం ఉమ్మెడ శివారులోని బ్రిడ్జి వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద నీటిలో ఉమామహేశ్వర ఆలయం నీట మునిగింది. రెంజల్ కందకుర్తి వద్ద గోదావరికి వరద పోటెత్తడంతో అంతర్రాష్ట్ర వంతెన మీదుగా మహారాష్ట్రకు రాకపోకలు సాగించకుండా రెంజల్ ఎస్సై చంద్రమోహన్ స్థానికుల సహకారంతో జేసీబీని రోడ్డుకు పెట్టించి రాకపోకలు నిలిపివేశారు.



ముప్కాల్: నాగంపేట్‌లో నీట మునిగిన పొలాలు

నవీపేట మండలంలోని కోస్లీ, యంచ, మిట్టాపూర్, అల్జాపూర్, బినోల గ్రామాలలోని గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని తహశీల్దార్ వెంకట రమణ గురువారం పరిశీలించారు. నవీపేట్ మండలంలోని కోస్లీ, యంచ, మిట్టాపూర్, అల్జాపూర్, బినోల గ్రామాల్లోని గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని తహసీల్దార్ వెంకట రమణ పరిశీలించారు. ఆలూర్ మండల కేంద్రం నుంచి మాక్లూర్ మండలం గుత్ప వెళ్లే మార్గంలో వరద రోడ్డుపై ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బోధన్ రెవెన్యూ డివిజన్‌లోని బోధన్, సాలూర, పొతంగల్ మండలాల పరిధిలో విస్తరించి ఉన్న మంజీర నదిలో భారీ వరద చేరింది. మహారాష్ట్ర సరిహద్దు సాలూర మండల శివారులోని మంజీర నది లోలెవల్ పాత వంతెన మీదుగా వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. బోధన్‌లో పలు లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వర్షపు నీటిని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, బోధన్ మండలంలోని హంగర్గలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో పర్యటించి వరద, ముంపు పరిస్థితులను పరిశీలించారు.



ముప్కాల్: గుండెవాగు ప్రవాహంతో నీట మునిగిన పొలాలు



ముప్కాల్‌లో నిండుగా ప్రవహిస్తున్న పెద్ద వాగు



కోతకు గురైన కమ్మర్‌పల్లి ఉప్లూర్ రోడ్డు



ఉప్లూర్‌లో బట్టొర్రె వద్ద రహదారిపై నుంచి ప్రవహిస్తున్న వరద



వర్ని: జలాల్‌పూర్ శివారులో ప్రవహిస్తున్న అలుగు



వర్ని: కోకల్ దాస్ తండా శివారులో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద



వర్ని: లక్ష్మీసాగర్ ప్రాజెక్టు నుంచి వెళ్తున్న వరద ప్రవాహం



వేల్పూర్: మోతె వద్ద కప్పలవాగు వరద ఉధృతి



మాక్లూర్: అమ్రాద్‌లో రైల్వే లో లెవల్ రహదారిపై నిలిచిన వర్షపు నీరు



నవీపేట: కోస్లీలో గోదావరి నది ఉధృతిని పరిశీలిస్తున్న తహసీల్దార్



కందకుర్తి గోదావరి వద్ద పరిస్థితిని పరిశీలిస్తున్న అధికారులు



నందిపేట: ఉమ్మెడ బ్రిడ్జి వద్ద ఉధృతంగా పారుతున్న గోదావరి



నందిపేట: బాద్గుణ చెరువు వద్ద ఉధృతంగా పారుతున్న అలుగు



రుద్రూర్: పొతంగల్ శివారులో ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరానది



రుద్రూర్: పొతంగల్‌లో నీట మునిగిన పంట పొలాలు



రుద్రూర్: సోంపూర్-హున్సా మధ్య ప్రవహిస్తున్న వాగు



సుంకినిలో వరద పరిస్థితిని తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో



నవీపేట: యంచ-అల్జాపూర్ రోడ్డుకు అడ్డుగా పెట్టిన ట్రాక్టర్



వేల్పూర్: మోతె వాగును పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ



బోధన్‌లో ప్రగతినగర్ రోడ్డు వద్ద నిలిచిన నీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్



బోధన్: హంగర్గలో స్థానికులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో



సాలూర శివారులో వంతెన మీదుగా ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీర నది



సాలూర శివారులో నీట మునిగిన పంటలు

కొలువుదీరిన గణనాథులు



నందిపేట: నంది యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడు



కమ్మర్‌పల్లిలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..



రెంజల్‌లో..

డొంకేశ్వర్/ ఆర్మూర్‌టౌన్/ బాల్కొండ/ రెంజల్/ కమ్మర్‌పల్లి/ వేల్పూర్/ పెర్కిట్/ నందిపేట్/ నవీపేట్/ బోధన్‌రూరల్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా అందంగా ముస్తాబైన మండపాల్లో గణనాథుడు కొలువుదీరాడు. భక్తులు గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో సత్య(కర్ర) గణపతి కొలువైంది. స్థానిక రామాలయం నుంచి కర్ర గణపతిని ఊరేగింపుగా సత్య గంగవ్వ మండపానికి తీసుకొచ్చారు. సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో సత్య గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలో గణేశ్ ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. కొందరు భక్తులు ఇంట్లో నెలకొల్పిన విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. గల్ఫ్ దేశమైన బహ్రెయిన్‌లోని మహారాష్ట్ర కల్చర్ భవన్‌లో తెలుగు, మరాఠీలు గణేశ్ ఉత్సవాలు నిర్వహించారు. మెండోరా మండలం దూదిగాం గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు మత సామరస్యం కాపాడేందుకు మట్టిగణపతులను బుధవారం పంపిణీ చేశాడు. ప్రతి ఏటా 111 మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముప్కాల్, బాల్కొండ, రెంజల్, పెర్కిట్, నందిపేట్, నవీపేట్‌లో ప్రజలు గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. బాల్కొండ ఎమ్మెల్యే హైదరాబాద్‌లోని తన నివాసంలో సతీమణి నీరజారెడ్డితో కలిసి వినాయక చవితి పూజలు నిర్వహించారు. బోధన్ పట్టణంలోని చక్రేశ్వర శివాలయంలో ప్రతిష్ఠించిన సార్వజనిక్ గణపతికి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాసుల సాయిలు, అధికారులు పట్టణ ప్రముఖులు పూజలు చేశారు.



బాల్కొండ రైతు ఉత్పత్తి దారుల సంఘంలో పూజలు చేస్తున్న రైతు నాయకులు



బోధన్ చక్రేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



డొంకేశ్వర్‌లో కొలువైన కర్ర గణపతి వద్ద సర్వసమాజ్ కమిటీ సభ్యులు



బహ్రెయిన్‌లో మహారాష్ట్ర కల్చర్ భవన్‌లో గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్న మరాఠీలు, తెలుగు ప్రజలు



ముప్కాల్: రెంజర్లలో వల గొడుగుతో వినాయకుడిని ఊరేగిస్తున్న గంగపుత్రులు



ముప్కాల్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న కేజీబీవీ విద్యార్థినులు

పెర్కిట్: సెవెన్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో..

ఆర్మూర్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక



నందిపేట ప్రజా వేదికలో వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

నందిపేట్: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు. 2024ఏప్రిల్1నుంచి 2025మార్చి31 వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను సంబంధిత అధికారులు చదివి వినిపించారు. మండలంలో రూ. 7.26 కోట్లు కూలీలకు వేతనాలుగా, రూ. 5.37 కోట్లు సామాగ్రి చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ పనులపై తనిఖీలు చేపట్టగా ఉపాధి హామీ సిబ్బంది పని ప్రదేశంలో కూలీల మస్టర్లపై సంబంధిత అధికారులు రోల్ కాల్ చేయకపోవడం, కొలతల్లో తేడాలు, కూలీల సంతకాలు, ఆధార్ లేకుండా వేతనాలు చెల్లింపు, మస్టర్ల హాజరు గణన లెక్కింపులో తప్పిదాలు ఉన్నట్లు గుర్తించినట్లు వారు తెలిపారు. తగు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీపీవో నారాయణ, శ్రీనివాస చారి, ఎస్‌ఆర్పీ చారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో లక్ష్మీకాంత్, ఏపీవో సవిత, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.